

తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం 2


# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 05 ఫిబ్రవరి, 2026 పేజీలు :08




## బాల్యవివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలి

వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య

**ప్రజాపక్షం/హనుమకొండ :** బాల్యవివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని కృషి చేయాలని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కనకదుర్గ కాలనీలో మహిళా శిశు సంక్షేమ శాఖ, షేర్ ఎన్ జీవో సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన ప్రచార రథాన్ని ఎంపీ డాక్టర్ కడియం కావ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ బాల్యం అమూల్యమైన దశ అని పేర్కొన్నారు. బాల్యవివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరకమానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలు అమలు చేస్తోందని, బాలికల విద్యను ప్రోత్సహిస్తూ ఉచిత విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందని గుర్తు చేశారు. బాల్యవివాహాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. పిల్లలు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో షేర్ ఎన్జీవో డైరెక్టర్ గోపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ సిరీష, వరంగల్ సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ వసుధ, సభ్యురాలు మధు, హనుమకొండ సీడబ్ల్యూసీ సభ్యుడు సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజర్లు జ్ఞానేశ్వరి, జగన్, చామంతి, జమున, ప్రశాంతి, కల్పన, ప్రభాకర్, గాయత్రి పాల్గొన్నారు.




# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

దేశంలో సన్న బియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

అభివృద్ధిని చూసి ఓర్వలేక జిల్లా మార్పు అసత్య ప్రచారం

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర ఐటి, ఇండస్ట్రియల్, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 8,27,20,2122 వార్డుల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి నిర్వహించిన ఎన్నికల కార్నర్ మీటింగ్‌లో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. గత ప్రభుత్వంలో సంక్షేమాన్ని విస్మరించారని ఆరోపించారు. ప్రతిపక్షాల విమర్శలను తిప్పి కొడుతూ.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంపై మంత్రి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉచిత బస్సు సాధ్యం కాదన్న వారికి మేడారం జాతరే నిదర్శనమని చెప్పారు. మహిళలు బస్సులో ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని.. ఒకవేళ ఎక్కడైనా బస్సులో టికెట్ తీసుకోవాల్సి వస్తే తమకు ఓటు వేయకండి అంటూ ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. కానీ తమ

తరువాయి 2లో..



## భద్రకాళీ అమ్మవారిని దర్శించుకున్న కుడా చైర్మన్ దంపతులు 2


## హ్యాండ్లూమ్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు




2

## వట్టేవాగు జాతరలో తిరుగువారం పండుగ

పెద్ద ఎత్తున మొక్కులు చెల్లించుకున్న భక్తులు



2

## పాఠశాల ప్రహరీగోడ.. మరుగుదొడ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి

జిల్లా కలెక్టర్ హైమావతి



2

## అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం

(మొదటిపేజి తరువాయి)

ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోందని గుర్తు చేశారు. భూపాలపల్లి నియోజకవర్గానికి ఇప్పటికే 3,500 ఇళ్లు మంజూరయ్యాయని. ఇళ్లు లేని ప్రతి పేదవాడికి ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యత తమదేనని హామీ ఇచ్చారు. ఉద్యోగాల భర్తీలో గత ప్రభుత్వం విఫలమైందని, 10 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న గ్రూప్1 నియామకాలను తమ ప్రభుత్వం అత్యంత వేగంగా పూర్తి చేసిందని శ్రీధర్‌బాబు తెలిపారు. భూపాలపల్లి జిల్లా ఎక్కడికీ పోదని, ప్రతిపక్షాలు రాజకీయ లబ్ధి కోసమే తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో 30 వార్డులలో ఉమ్మడి కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించి భూపాలపల్లి అభివృద్ధికి సహకరించాలని కోరారు. భూపాలపల్లి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, సిపిఐ, సిపిఎం జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, బందు సాయిలు, స్థానిక నాయకులు అభ్యర్థులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న కుడా చైర్మన్ దంపతులు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్దిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని బుధవారం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ(కుడా) చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి దంపతులు తమ వివాహ్ వార్షికోత్సవం సందర్బంగా సందర్శించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన కుడా చైర్మన్ దంపతులకు ఆలయ అధికారులు, అర్చకులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఆలయ మహా మండపంలో శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అర్చకులు, వేద పండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రాలు బహుకరించి ప్రసాదాలు అందజేశారు.

## వాహనదారుడుకి 30 రోజులు జైలు శిక్ష

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన శివరాత్రి దేవయ్య అనే వ్యక్తి గత రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలో మద్యం సేవించి వాహనం నడుపుతూ 11వ సారి పోలీసులకు చిక్కాడు. దీంతో ట్రాఫిక్ పోలీసులు సదరు వాహనదారున్ని బుధవారం సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరుచుగా, సదరు వ్యక్తిని 30 రోజులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జైలు శిక్ష విధిస్తూ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎస్. ఫాతిమా చిన్నప్ప తీర్పు వెల్లడించినట్లుగా కాజీపేట ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న తెలియజేశారు.

# మరుగుదొడ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి

**ప్రజాపక్షం/సిద్దిపేట :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రహారీగోడల అవసరమగు పాఠశాలలు, మరుగుదొడ్ల నిర్మాణాలను యుద్ధ ప్రతిపాదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హైమావతి పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో కాన్ఫరెన్స్‌హాల్‌లో జిల్లాలోని ఎంజిఎన్‌ఆర్‌ఈజీఎస్ కింద నిర్మాణంలో పనులు, ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు గురించి ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ జిల్లాలో ఆయా గ్రామంలో ఎంజిఎన్‌ఆర్‌ఈజిఎస్ కింద చేపట్టిన అంగన్‌వాడీ భవనాలు. గ్రామపంచాయతీ భవనాలు. సబ్‌సెంటర్లు. గ్రామమహిళ సమాఖ్య. ఫుడ్ గ్రైన్ స్టోరేజ్ ఆయా పాఠశాలల్లో ప్రహారిగోడ, మరుగుదొడ్లు నిర్మాణాలపై సమీక్షించారు. పాఠశాల ప్రహారిగోడల నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణంకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థలం ఉండి పనులు మొదలవ్వని వాటిని వెంటనే పనులు మొదలు పెట్టి యుద్ధ ప్రాతిపాదికన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చేసే పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఒక ప్రణాళిక ప్రకారం పనుల్లో ప్రతి వారి పురోగతి సాధించాలని నిర్మాణంలో ఉన్న పనులు ఈనెల చివరికల్లా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈసమావేశంలో డిఆర్‌డిఓ జైదేవ్ ఆర్య, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా గృహనిర్మాణశాఖ అధికారి పవన్‌కుమార్, ఎఈలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక వివక్షతను ప్రశ్నించడమే విద్యార్థుల కర్తవ్యం

### కేయూ రిజిస్టర్ ప్రొఫెసర్ వి.రామచంద్రం

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** నేడు భారతీయ సమాజంలో పాతుకుపోయిన సామాజిక వివక్షను ప్రశ్నిస్తూ, దళిత జాతులను జాగృతం చేయడమే యూనివర్సిటీ విద్యార్థుల కర్తవ్యం అని కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ వి.రామచంద్రం అన్నారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీలో బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ బి.సతీష్ అధ్యక్షతన రాజనీతి శాస్త్రం సెమినార్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మొదటి 'తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం'ను నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ నేడు మనం 'తెలంగాణ సామాజిక న్యాయదినోత్సవం' జరుపుకోవటానికి అనేకమంది తమ జీవితాలను త్యాగం చేశారని, అనాదిగా సామాజిక కుల అంతరాలను, వివక్షను ఎదురుకుంటున్న దళిత, బడుగు, బలహీన వర్గాలు తమ అస్తిత్వంను నెలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మరో అతిథిగా విచ్చేసిన పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ కట్ల రాజేందర్ మాట్లాడుతూ సమాజంలో సగానికి పైగా ఉన్న దళిత,బడుగు బలహీన




వర్గాల ప్రజలకి రాజ్యాంగం కల్పించిన హక్కులను వివక్షత లేకుండా ప్రభుత్వాలు వాటిని అమలు చేయడమే నిజమైన సామాజిక న్యాయ దినోత్సవంగా భావించవచ్చని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్ర రాజు, రాజనీతి శాస్త్రం, తెలుగు శాఖ అధిపతులు డాక్టర్ సంకినేని వెంకటయ్య, డాక్టర్ మామిడి లింగయ్య, బిసి టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ గడ్డం కృష్ణ, డాక్టర్ సదాశివుడు, టీ.వెంకటేష్ డాక్టర్ సాదు రాజేష్, డాక్టర్ వెంకట్ గోపీనాథ్ తో పాటు పలువురు అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను గెలిపించాలి

**ప్రజాపక్షం/జనగామ :** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పాల్వంచ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డిసిసి అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం జనగామలోని 04,19 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్నర్ మీటింగ్‌ల వద్ద మాట్లాడారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ప్రజాపాలన అందిస్తుందన్నారు. జనగామ మున్సిపాల్టీలో అత్యధిక స్థానాల్లో గెలుపొంది కాంగ్రెస్ జెండా ఎగరవేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు అత్యధికంగా నిధులు తెప్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమలో టిపిసిసి సభ్యులు లకావత్ లక్ష్మి నారాయణ నాయక్, చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, జనగామ మున్సిపల్ మాజీ ఛైర్మన్లు వై సుధాకర్, వేమళ్ల సత్యనారాయణరెడ్డి, మార్కెట్ కమిటి ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మాజీ ఛైర్మన్ కాగితాపురం మహేందర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ కంచె రాములుతో పాటు అనేక మంది పాల్గొన్నారు. 14వ వార్డులో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

# వట్టేవాగు జాతరలో తిరుగువారం పండుగ

**ప్రజాపక్షం/గూడూరు :** చింతలగట్టు వట్టేవాగు జాతర ముగింపు సందర్భంగా నిర్వహించే తిరుగు వారం పండుగ బుధవారం గూడూరు మండలంలోని చింతలగట్టు వట్టేవాగు జాతరలో ఘనంగా తిరుగువారం పండుగ ఘనంగా నిర్వహించారు. తిరుగువారం పండుగ (లేదా వనప్రవేశం) జాతర జరిగిన బుధవారం తర్వాత వచ్చే బుధవారం ఘనంగా జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా అమ్మవార్లను గద్దెలపై నుండి తిరిగి వనానికి (అడవికి) పంపే వనప్రవేశం తేదా తిరుగు ప్రయాణం ఆదివాసి పూజారులు నిర్వహించే ప్రత్యేక పూజలు మరిము గద్దెలను శుభ్రం చేశారు. వనప్రవేశం (తిరుగుప్రయాణం ) నాటుగు రోజుల మహాజాతర ముగిసిన తర్వాత సమ్మక్క సారలమ్మ దేవతలు గద్దెల నుండి ఆదివాసీ సాంప్రదాయ పద్ధతిలో అడవి తిరిగి పంపిస్తారు. గుడి మెలిగే పండుగ నుండి జాతర జరిగే వేడుకల్లో భాగంగా గద్దెల వద్ద పూజాలు చేసి అమ్మవార్లు వనానికి చేరుకున్నాక ఈతిరుగు వారం పండుగ ఆదివాసీ పూజారులు దారం సిద్దు జాతర కమిటి అధ్యక్షుడు కారం లక్ష్మ య్య ఆధ్వర్యంలో ఆదివాసీ పూజారులు సాంప్రదాయపద్దితిలో గద్దెలను శుభ్రం చేసి సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు గోవిందరాజులకు ప్రత్యేక పూజాలు నిర్వహించి డప్పు వాయిద్యాలతో తల్లులు సాంప్రదాయపద్దతిలో వనప్రవేశ పూజులు నిర్వహిస్తారు, ఈకార్యక్రమంలో జాతరలో పెద్ద ఎత్తున భక్తులు



మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు వారి బోనాలతో తల్లులుకు నైవేధ్యం సమర్పించడం జరుగుతుంది. గూడూరు మండలంలోని 41 గ్రామపంచాయతీ లో భక్తులు కాకుండా వివిధ మండలాల నుండి పెద్ద ఎత్తున భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

శ్రీ గబ్బిలాల మడుగు జాతరలో ఘనంగా తిరుగు పండగ శ్రీగబ్బిలాల మడుగు జాతరలో తిరుగు పండుగ ఘనంగా నిర్వహించారు. జాతర కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన తిరుగు పండగ ను బోల్లెపల్లి గ్రామాలకు చెందిన మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో వనదేవతలకు నైవేధ్యం సమర్పించడం జరిగింది. బుధవారం రోజున ఆదివాసి పూజారులు గద్దెనలను శుభ్రం చేసి ప్రత్యేక పూజాలు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. తిరుగు పండగలో బోల్లెపల్లి మచ్చర్ల దమరవంచ బ్రహ్మణపల్లి గ్రామాలతోపాటు వివిద మండలాలనుండి పెద్ద ఎత్తున భక్తులు ప్రజలు పాల్గోనడం జరిగింది.

## బాల్యవివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలి

**ప్రజాపక్షం/హనుమకొండ :** బాల్యవివాహాలను అరికట్టేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని కృషి చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కనకదుర్గ కాలనీలో మహిళా శిశు సంక్షేమ శాఖ, షేర్ ఎన్‌జీవో సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన ప్రచార రథాన్ని ఎంపీ డాక్టర్ కడియం కావ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ బాల్యం అమూల్యమైన దశ అని పేర్కొన్నారు. బాల్యవివాహాలు పిల్లల చదువు, ఆరోగ్యం, శారీరకమానసిక అభివృద్ధిపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతాయని అన్నారు. చదువు మధ్యలో ఆగిపోవడం వల్ల జీవితాంతం ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేర్ ఎన్‌జీవో డైరెక్టర్ గోపాల్ రెడ్డి, కోఆర్డినేటర్ సిరీష, వరంగల్ సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ వసుధ, సభ్యురాలు మధు, హనుమకొండ సీడబ్ల్యూసీ సభ్యుడు సుధాకర్, శ్రీకాంత్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజర్లు జ్ఞానేశ్వరి, జగన్, చామంతి, జమున, ప్రశాంతి, కల్పన, ప్రభాకర్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం

**ప్రజాపక్షం/జనగామ :** జనగామలో బుధవారం తెలంగాణ న్యాయ సామాజిక దినోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో అధికారులు ప్రతిజ్ఞ చేశారు. సామాజిక న్యాయం, సమానత్వం సమ్మిళిత అభివృద్ధియే లక్ష్యంగా అసమానతలకు వివక్ష లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ అన్నారు. జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎల్ నర్సింహారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమానత్వం, సాధికారిత పెంపొందించే లక్ష్యంతోఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం కలెక్టరేట్‌లో పని చేసే హౌస్ కీపింగ్ సిబ్బందికి సన్మాణించారు. అదనపు కలెక్టర్ పింకేషన్‌కుమార్, బెన్‌షాలోమ్‌తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుపై సమీక్ష..** డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపుపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ బుధవారం పంచాయతీ రాజ్, ఇరిగేషన్, సోషల్ వెల్ఫేర్ తదితర ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్షించి ఈనెల 15లోగా ఎబిలతో సహాయ హౌసింగ్ శాఖకు అందజేయాలని ఆదేశించారు.

## హ్యాండ్లూమ్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు

**ప్రజాపక్షం/వరంగల్ :** జిఐ సర్టిఫికేషన్ ద్వారా వరంగల్ దర్రీలు వంటి సంప్రదాయ హ్యాండ్లూమ్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ రీజినల్ ఇన్‌చార్జ్ బిఎస్ గణేష్, బెంగుళూర్ జిఐ టాగ్, ఎస్‌జె సిఈఓ శ్రీ తేజస్, వరంగల్ రిజినల్ డిప్యూటీ డైరెక్టర్ కె.జయరావు, వీవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిప్ప వెంకటేశ్వర్లు అన్నారు. నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, నోయిడా, ప్రాంతీయ కార్యాలయం హైదరాబాద్ ఆధ్వర్యంలో, టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, హ్యాండ్లూమ్స్ అభివృద్ధి కమిషనర్ కార్యాలయం ఆధ్వర్యంలో, భౌగోళిక సూచిక (జిఐ) యూజర్ అధికరణ శిబిరంను వరంగల్ లోని కొత్తవాడ పద్మశాలి ట్రస్ట్ ఫంక్షన్ హాల్ బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా వారు హాజరై జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక చేనేత కార్మికులకు భౌగోళిక సూచిక (జిఐ) సర్టిఫికేట్ పొందడం ప్రాముఖ్యతను తెలియజేయడం, నమోదు ప్రక్రియలో వారికి మార్గదర్శనం చేయడం జరిగిందన్నారు. జిఐ సర్టిఫికేషన్ ద్వారా వరంగల్ దర్రీలు వంటి సంప్రదాయ హ్యాండ్లూమ్ ఉత్పత్తులు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు, మార్కెట్ విస్తరణ, లాభదాయకతను పొందగలరు. జిఐ బ్రాండ్ ప్రాంతానికి బ్రాండ్ విలువను పెంచడమే కాకుండా మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి తోడ్పడుతుందని, ఎగుమతులను పెంచుతుంది, హ్యాండ్లూమ్ ఉత్పత్తులకు విలువను జోడిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, వరంగల్ అసిస్టెంట్ డైరెక్టర్, చేనేత, జౌళి శాఖ, శ్రీ వరంగల్ డిఎంఓ, టెస్కో బి.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ డైరెక్టర్, వీవర్స్ సర్వీస్ సెంటర్, హైదరాబాద్ బి. సునీత, హన్మకొండ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ మండలంలో వైద్య శిబిరం

**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండల వైద్యాధికారి డాక్టర్ సుమన్ ఆధ్వర్యంలో గొల్లపల్లి గ్రామంలో వైద్య శిభిరం నిర్వహించారు. ఈ శిభిరంలో 115 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేపట్టగా, 11 మందికి రక్త నమూనా పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలో వైద్య సిబ్బంది ఫీవర్ సర్వే నిర్వహించి ఫ్రైడే డ్రైడే పాటించేలా ప్రజలను అప్రమత్తం చేశారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీజనల్ వ్యాధులు అయి న జ్వరం, దగ్గు, జలుబు, ఆయాసం వంటి సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యుడు డాక్టర్ రాహుల్, హెల్త్ అసిస్టెంట్లు రవి చంద్ర రెడ్డి, నాగలక్ష్మి, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు తాత్కాలిక అంతరాయం

**ప్రజాపక్షం/నెక్కొండ :** మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం విద్యుత్ సరఫరాకు తాత్కాలిక అంతరాయం ఏర్పడనుంది. 132 కెవి సబ్‌స్టేషన్‌లో ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు మరమ్మత్తులు చేపట్టనున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఈ మరమ్మత్తుల కారణంగా సంబంధిత పరిధిలోని అన్ని సబ్‌స్టేషన్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని పేర్కొన్నారు. కావున మండలంలోని అన్ని గ్రామాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఎఇ చిరంజీవి కోరారు.

## వార్డు అభివృద్ధికి కృషి చేస్తా



**ప్రజాపక్షం/తొర్రూరు :** మున్సిపల్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్‌గా అవకాశం ఇస్తే అభివృద్ధికి కృషి చేస్తానని బిఆర్ఎస్ రెండవ వార్డు అభ్యర్థి సర్వి వెంకన్న అన్నారు. బుధవారం మద్దతుదారులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ కౌన్సిలర్‌గా గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. బీఆర్ఎస్ హయాంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మున్సిపాలిటీలోని వార్డుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలిశాల ఎల్లయ్య, వార్డు ఇన్‌చార్జ్‌లు బస్వ మల్లేశ్, హన్మంతు, బీఆర్ఎస్ నాయకులు దొనికెన కుమార స్వామి, ముద్దసాని వెంకటేశ్వర్లు, ఎనుగంటి కిరణ్, సంతోశ్, హరీశ్, సలీం, భీష్మ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్‌కు ముగ్గురు ఎంపిక

**ప్రజాపక్షం/కాళేశ్వరం :** మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం క్లస్టర్ పరిధిలో ముగ్గురు విద్యార్థులు సిఎం కప్‌కు ఎంపికయ్యారు. వాలీబాల్‌లో అత్యంత ప్రతిభ కనబరిచిన రఘు ప్రసాద్, బొల్లె మహేష్, ఎర్రోళ్ల మహేష్ వాలీబాల్ క్రీడల్లో జిల్లా స్థాయి కప్‌కు ఎంపికయ్యారు. కాళేశ్వరం క్లస్టర్ల్ కేంద్రంగా సిఎం కప్ నిర్వహించగా అందులో మండల స్థాయికి ఎంపికయ్యారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ




**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఈనెల 12 దేశవ్యాప్తంగా నిర్వహించే కార్మికుల సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ అన్నారు. వరంగల్ ఆధ్వర్యంలో రంగశాయిపేట సెంటర్‌లోని గవిచర్ల క్రాస్ వద్ద సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కార్మికుల పట్ల మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, దేశంలో పెట్టుబడిదారులకు ఇస్తున్న ప్రాధాన్యత, దేశ కార్మిక వర్గానికి, దేశ రైతాంగానికి ఈ ప్రభుత్వం ఇవ్వడంలేదన్నారు. మొదటి నుంచి కూడా టాటా బిర్లా, కాపర్ అంబానీ, ఆదాని లాంటి పెట్టుబడుల వైపే, వాళ్ల వైపు నుండి పనిచేస్తున్నటువంటి విధానాలను కార్మిక వర్గం ప్రజలు రైతులు గమనిస్తున్నారన్నారు. మోడీ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలు, రైతు సంఘాలు కలిసి ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించాలని పిలుపునివ్వడం జరిగిందని, కార్మిక వర్గం మన హక్కుల కోసం, మన హక్కుల సాధన కోసం అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేయం నాయకులు రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి రాచర్ల బాలరాజు, ఐఎఫ్టియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలకంటి రాజేందర్, ఐఎఫ్‌టియు వరంగల్ నగర కార్యదర్శి బన్న నర్సింగం, నగర అధ్యక్షులు జయ బాబు, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రేట్లను పెంచాలి



**ప్రజాపక్షం/ వరంగల్ :** నిత్యావసరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల కూలీ రేట్లను పెంచాలని యూనియన్ అధ్యక్షులు ఆరేపల్లి కృష్ణ అన్నారు. వరంగల్‌లోని జిల్లా రైసుమిల్లు అసోసియేషన్ కార్యాలయంలో ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్‌కి డిప్యూటీ కమిషనర్ లేబర్ ఆఫీసర్, ఎఫ్‌సిఐ ఫిజికల్ మేనేజర్ కాజీపేట, ఎఫ్‌సిఐ గోదాం యజమాని చల్లా శ్రీనివాస్ రెడ్డిలకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎఫ్‌సిఐ గోదాములలో సుమారు 2500 నుండి 3000 మంది హమాలీ కార్మికులు 30 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారన్నారు. లారీలల్లో దిగుమతి చేసిన హమాలీ కార్మికుల కష్టానికి లారీ యజమానులు ఒక ఎసికె చొప్పున కూలి రేట్లు చెల్లిస్తారన్నారు. ఈ రేట్లు గత డిసెంబర్ తో గడువు ముగిశాయని, మళ్లీ కూలి రేట్లు పెంచుకోవాలని జనవరి 5న యజమాన సంఘానికి డిమాండ్ నోటీసు ఇవ్వడం జరిగింది, కాని యజమాని సంఘాలు ఇలాంటి స్పందన లేకపోవడం దారుణమన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు లేని కారణంగా కార్మిక కుటుంబాలు అర్థాకలితో అలమటిస్తున్నారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాందాటి శీను, యూనియన్ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని సతీష్, మూసుకు నర్సయ్య, మేకల రమేష్, ఈదుల రవి, గంట రమేష్, నాగలి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతిపక్షాలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారు

### మాజీ ఎంఎల్‌ఎలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపనేని నరేందర్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** అధికార పార్టీ నాయకులు, ప్రతిపక్షాలను, ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడి, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నర్సంపేట మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ నన్నపనేని నరేందర్‌లు విమర్శించారు. నర్సంపేటలోని గ్రీన్ రీసార్ట్ లో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో నర్సంపేట నియోజకవర్గం చాలా అభివృద్ధి చెందిందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో 30 వార్డుల్లో 30 బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని దీమా వ్యక్తం చేశారు. నర్సంపేట మున్సిపల్ పై బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తామని, అధికార పార్టీ నాయకులు ప్రతిపక్షాలను, ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో అధికార పార్టీ నాయకులకు ప్రజలు తగిన బుద్ది చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజక వర్గ కో ఆర్డినేటర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపిపి, క్లస్టర్ బాధ్యులు, మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షులు, జిల్లా నాయకులు, మాజీ మార్కెట్ చైర్మన్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్, కమిటీ కార్యదర్శి శింగిరికొండ మాధవ శంకర్‌కు సమ్మె నోటీస్




**ప్రజాపక్షం/ నర్సంపేట :** కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు, కార్మిక చట్టాల సవరణను వ్యతిరేకిస్తూ కార్మికులకు నష్టం జరిగే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని అఖిల పక్ష నాయకులు బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, హమలీ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, ఏఐటియుసి సివిల్ సప్లై రాష్ట్ర నాయకులు గుంపెల్లి మునీశ్వర్, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్ అన్నారు. అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కమిటీ కార్యదర్శి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు శింగిరికొండ మాధవ శంకర్‌లకు సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఉన్న బడా కార్పొరేట్ శక్తులు దోపిడీ చేసుకోవడానికి కార్మిక చట్టాలు అడ్డుగా ఉన్నాయనే సాకుతో కేంద్ర ప్రభుత్వంతో ములాఖత్ అయి కార్మిక చట్టాల సవరణ చేయడం సరికాదని, కార్మిక వర్గం ఒకటై ఈ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పెరమండ్ల రవి, రాములు, జనార్ధన్, ప్రసాద్, మల్లయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఉత్తీర్ణతా శాతం పెంచాలి

### మండల విద్యాధికారి పురుషోత్తం రెడ్డి

**ప్రజాపక్షం/మహాదేవ్‌పూర్ :** పదవ తరగతి ఉత్తీర్ణతా శాతం పెంచాలని మండల విద్యాధికారి పురుషోత్తం రెడ్డి అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని బాలుర స్కూల్ కాంప్లెక్స్‌లో బయాలజీ ఉపాధ్యాయుల ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా పాఠశాలల్లో సకాలంలో సిలబస్ పూర్తి చేసి పదవ తరగతి విద్యార్థుల విద్య పట్ల శ్రద్ధ తీసుకుని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. అనంతరం రిసోర్స్ పర్సన్స్‌గా బి.ప్రభాకర్ రెడ్డి వివిధ విశయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలుర స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాద్యాయుడు అనీల్‌కుమార్, ఐదు మండలాల బయాలజీ ఉపాధ్యాయులు సమ్మయ్య, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, కామిడి సతీష్ రెడ్డి, కుసుమ వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, రవిందర్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వర్లు, దయానంద స్వామి, భాస్కర్, మేరీ బాయి, సువర్ణ, సంధ్య, జయరాజ్, శ్రీకాంత్, వెంగళ శ్యామ్ కుమార్, శ్రీనివాస్‌గోపి నాయక్, రాజు, శివ, వసుధ ప్రియ, జ్యోతి పాల్గొన్నారు.

## కలష్ సీడ్స్‌తో ఖర్చు తక్కువ దిగుబడి ఎక్కువ

**ప్రజాపక్షం/మహాదేవపూర్ :** కలష్ సీడ్స్‌తో రైతులకు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చని కలష్ సీడ్స్ కంపెనీ ఏరియా మేనేజర్ రత్నాకర్ రెడ్డి అన్నారు. బుధవారం మహాదేవపూర్ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన రైతు కొరిపెల్లి సుగ్రీవ రావు మిరప తోటలో పంట ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు.ఈ సందర్భంగా 250 రైతులు పాల్గొన్న పంట ప్రదర్శన క్షేత్రంలో కలష్ సీడ్స్ కంపెనీ వారి బిఎస్ఎస్919 వరంగల్ చాపట మిర్చి రకము విత్తనాల దిగుబడిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలష్ సీడ్స్‌తో సాగు చేసిన రైతులు అధిక దిగుబడులు పొందుతున్నారని అన్నారు. కలష్ విత్తనాలు వాతావరణ పరిస్థితులు, అన్ని రకాల తెగుళ్లను తట్టుకుని నిలబడతాయని దీంతో రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందుతారని అన్నారు. అనంతరం కలష్ విత్తనాలతో సాగు చేసి అధిక దిగుబడి సాధించిన రైతు కొరిపెల్లి సుగ్రీవరావును రైతుల సమక్షంలో సన్మానించి బహుమతి అందజేసారు.ఈ కార్యక్రమంలో విత్తన డిస్ట్రిబ్యూటర్ రాజమొగిలి, శంకర్,విత్తన డీలర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి

### టాపర్లకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ నగదు పారితోషికం



**ప్రజాపక్షం/నల్లబెల్లి :** ప్రభుత్వ విద్యను ప్రోత్సహించి గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక వనరులను కాపాడుకోవాలని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ డివిజన్ మేనేజర్ వరప్రసాద్ సూచించారు. బుధవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని జిల్లా పరిషత్తు పాఠశాలలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెని తలపెట్టిన మిషన్ పదో తరగతిలో భాగంగా చదువుకో తెలంగాణ కార్యక్రమంలో విధ్యార్థులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ వరంగల్ డివిజన్ మేనేజర్ వరప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ప్రతిభావంతుల విధ్యార్థి టాపర్లకు శ్రీరామ్‌లైఫ్‌ఇన్సూరెన్స్ కంపెనీ నగదు పారితోషికం అందజేసేందుకు 2 కోట్ల 20 లక్షల రూపాయలను రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిందని చెప్పారు . ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ విద్యపై నమ్మకం కలిగించేందుకు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కృషి చేస్తుందని చెప్పారు . శ్రీరామ్‌లైఫ్‌ఇన్సూరెన్స్ విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన టాపర్‌కు 5 లక్షల నగదు , ద్వితీయ స్థానం సాధించిన టాపర్‌కు 3 లక్షల నగదు ,రాష్ట్రంలోని జిల్లాల టాపర్లకు 2 లక్షల నగదు , 119 నియోజక వర్గ స్థాయిలలో 1 లక్ష రూపాయలతో పాటు రాష్ట్రంలోని 612 మండల స్థాయిలో మొదటి టాపర్లకు 10 వేల చొప్పున అందజేస్తుందని చెప్పారు . ఈ అవకాశాన్ని విద్యార్థులు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో నల్లబెల్లి జిల్లా పరిషత్తు ప్రదానోపాధ్యాయురాలు ఎ.వసంత ,కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాల ప్రత్యేకాధికారి ఎ.సునిత, నందిగామ ఇంచార్జీ ప్రదానోపాధ్యాయులు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరేన్స్ నర్సంపేట బ్రాంచి మేనేజర్ యాదండ్ల రాజు , డిఓ పి.శ్రీను (లోడి ) బిడిఇ చరణ్‌రాజ్, విజయ్ పాల్గొన్నారు.

## తక్కళ్లపల్లి రాజేశ్వరరావు చిరస్మరణీయుడు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** భౌతికంగా మరణించినా శాశ్వతంగా ఇద్దరు అంధులకు నేత్రదానంతో చూపునిచ్చిన రెవెన్యూ కాలనీకి చెందిన రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి, దివంగత తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు చిరస్మరణీయుడని తెలంగాణ నేత్ర అవయవ శరీర ధాతల వరంగల్ బాధ్యులు అన్నారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రం అందజేసి వారు తీసుకున్న చొరవ అభినందనీయమని బాధ్యులు అన్నారు. ఈ సందర్భంగా విచ్చేసిన కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు నేత్ర అవయవ శరీర దానాల గురించి అవగాహన కలిగించారు. కార్యక్రమంలో దాత బంధువులు పిన్నింటి అశోకరావు, సంస్థ బాధ్యులు కొసిరెడ్డి మల్లారెడ్డి, పరికిపళ్ళ వేణు, పెండ్లి ఉపేందర్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, భారతి, పద్మ సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వాటర్ బాటిల్ అందజేత



**ప్రజాపక్షం/నడికూడ :** నడికూడ మండలం చర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో 65 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్ లను పంపిణీ చేశారు.వచ్చే వేసవికాలం దృష్టిలో పెట్టుకొని పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కంచ రాజు కుమార్‌కు బాబు పుట్టిన సందర్భంగా వాటర్ బాటిళ్ళను విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుల ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ మాట్లాడుతూ వాటర్ బాటిల్ ను అందజేసిన కంచ రాజు కుమార్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లకావత్ దేవ, పుల్లూరి రామకృష్ణ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/స్టేషన్ ఘన్‌పూర్ :** చిల్పూర్ మండలం చిన్న పెండ్యాలలోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో బోనాల పండుగ సందర్భంగా రేణుక ఎల్లమ్మ తల్లిని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖ శాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండే విధంగా ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని ఎమ్మెల్యే ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీసేందుకు కృషి

### సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక కార్యదర్శి పల్లెపాడు దామోదర్



**ప్రజాపక్షం/దామెర :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీసేందుకు తమ సంస్థ కృషి చేస్తుందని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక కార్యదర్శి, వినియోగదారుల సమన్వ య మండలి దక్షిణ భారత చైర్మన్ పల్లెపాడు దామోదర్ వెల్లడించారు. దామెర మండలం ఊరుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. బుధవారం పోటీల్లో విజేతలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై. సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పల్లెపాడు దామోదర్ బహుమతులు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరికల్లాంటి పిల్లలు ఉన్నారని, అత్యంత నైపుణ్యత కలిగి ఉన్న వారందరికి చేయూతనిచ్చి అభివృద్ధిలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. వారి అభిలాషను గుర్తించి అన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు తమ సంస్థ ప్రయత్నిస్తుందన్నారు. అందులో భాగంగానే ఈ పోటీలు నిర్వహించి ఒక్కొక్క విజేతకు వెయ్యి రూపాయల విలువైన ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.సత్యనారాయణ మాట్లాడుతూ వివిధ స్వచ్ఛంద సంస్థల ద్వారా విద్యార్థులకు అందే ప్రయోజనాలు, పథకాలు ఏవి ఉన్నా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సర్వోదయ సమన్వయకులు రవీందర్,పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ ఆర్. గణపతి, విజయప్రభ, అనిత కుమారి, డాక్టర్ వి.జగన్, స్వరూప రాణి, వంగేటి లక్ష్మీ నారాయణ,శ్రీనివాస్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి




### జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఎ.నాగరాజ్

**పజాపక్షం/భూపాలపల్లి :** బాలికలు శరీరంలో జరిగే సహజ క్రియలపై అవగాహన కలిగివుండాలని, కాన్సర్ బారినపడకుండా స్వీయ జాగ్రత్తలు పాటించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి ఏ. నాగరాజ్ అన్నారు. న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కాన్సర్ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. జంగేడులోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తగినంత నీరు సేవించడం, శారీరక వ్యాయాయం చేయడం ద్వారా అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని సూచించారు. గైనకాలజి డాక్టర్లు ప్రత్యూష, లక్ష్మిలు మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్, ఇతర క్యాన్సర్లు నేడు మహిళలను వేధిస్తున్న అతిపెద్ద సమస్య అని, ప్రారంభ దశలోనే లక్షణాలను గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. ఆరోగ్య స్పృహ కలిగివుండి జీవించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ ప్లీడర్ బొట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు, డాక్టర్ ఎన్.నిహారిక, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫన్స్ కౌన్సెల్ శ్రీపుప్పాల శ్రీనివాస్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫన్స్ కౌన్సెల్ కే.అక్షయ, న్యాయవాది రాజ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో క్యాన్సర్ డే



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్‌లో ఆరోగ్య అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించడం ముందస్తు జాగ్రత్తలపై చైతన్యం కల్పించడంపై ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సదస్సుకు మెడికవర్ హాస్పిటల్ గ్యాస్ట్రో సర్జన్ డాక్టర్ సునీల్ నాగులు పాల్గొని, క్యాన్సర్ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆరోగ్యకరమైన జీవనశైలి, సమయానుకూల వైద్య పరీక్షల ప్రాముఖ్యత వంటి అంశాలపై వివరంగా మాట్లాడారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అప్పయ్య హాజరై, ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ నిర్మల, ఆర్.ఎం.ఓ మంజుల అలాగే మెడికవర్ హాస్పిటల్ సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మెడికవర్ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ మరియు ఈహెచ్‌ఎస్ పథకాల ద్వారా క్యాన్సర్‌కు సంబంధించిన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# కలుషిత పదార్థాలే క్యాన్సర్ కారకాలు



గెస్ట్ లెక్చర్ ప్రొఫెసర్ జి.రామేశ్వరం

**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** నేటి సమాజంలో మనిషి తీసుకునే ఇంటి బయట తీసుకునే ఆహార పదార్థాలు, చిరుతినుబండారాలు, కలుషితం అవుతుండడం వల్ల వాటిని మనం వాడడం ద్వారా క్యాన్సర్‌కు దారి తీస్తుందని గెస్ట్ లెక్చర్ ప్రొఫెసర్ జి.రామేశ్వరం అన్నారు. గురువారం సైకాలజీ విభాగ అధిపతి, కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం అధ్యక్షతన జరిగిన ఒక్కరోజు సెమినార్‌లో ప్రొఫెసర్ రామేశ్వరం మాట్లాడుతూ సమాజం ప్రకృతి తిను బండారాలపై మక్కువ చూపాలని మార్కెట్లో దొరికే పానీయాలు, బేకరీ ఫుడ్‌కు స్వస్తి చెప్పాలని అన్నారు. ఇప్పుడు ఉన్న సమయంలో క్యాన్సర్ బారిన పడుతున్న వాళ్లు భయపడాల్సిన భయం లేదు అని ఆరోగ్య పరంగా వైద్య విధానం ఉన్నదని అన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ జి.సంపత్ రెడ్డి, డాక్టర్ పి.మాలతిలు పాల్గొన్నారు

## నూతన గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/నడికూడ :** నూతన గౌడ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పోశాల సురేష్ గౌడ్, జిల్లా ఇంచార్జ్ తాళ్లపెల్లి హరికృష్ణ గౌడ్ మండలం అధ్యక్షులు పోశాల అనిల్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నడికూడ మండలం వరికోల్ గ్రామంలో ఎల్లమ్మ పండగ పురస్కరించుకొని నూతన గౌడ్ సంఘం క్యాలెండరు ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం పెద్దమనిషి పోశాల సమ్మయ్య గౌడ్,గ్రామ అధ్యక్షులు పోశాల రమేష్ గౌడ్, గ్రామ ఎల్లమ్మ టెంపుల్ అధ్యక్షులు పోశాల అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులు తాళ్లపెల్లి రాజు గౌడ్, గ్రామ కమిటీ మెంబెర్స్ ఒల్లలా మల్లయ్య గౌడ్, పోశాల రాజు గౌడ్, తాళ్లపెల్లి రఘుపతి గౌడ్, తాళ్లపెల్లి సాధానందం గౌడ్, ఓల్లాల కిరణ్ గౌడ్, పోశాల సంపత్ గౌడ్, నూతన గౌడ సంఘం అధ్యక్షులు ఉడుతల బాలకృష్ణ గౌడ్ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొనగా వారితో పాటు రాష్ట్ర కమిటీ మెంబెర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆనంద్ గౌడ్, కిరణ్ కుమార్ గౌడ్, రమేష్ గౌడ్, అంజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడా పోటీలు

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలకేంద్రంలో సిఎం కప్ క్రీడా పోటీలను బుధవారం మండలంలోని వివిధ గ్రామాల క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసారు.ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించే సిఎం కప్ పోటీలను ప్రజా ప్రతినిధులు ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్ మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని అన్నారు.అనంతరం తహసీల్దార్ రామారావు,మండల విద్యాధికారి మాట్లాడుతూ రాబోవు ఒలంపిక్స్‌కు క్రీడాకారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని దేవానికి పేరు తేవాలని ఆకాంక్షించారు.భావోద్వేగాలను అదుపులో ఉంచుకుని గెలుపోటములను సమానంగా స్వీకరించాలని అన్నారు.ఈ సందర్భంగా జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు వ్యాయామ ఉపాద్యాయులకు టీషర్ట్‌లు పంపిణీ చేసి విజేతలకు బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో సిఎం కప్ మండల ఇంచార్జి అర్జున్,ఉప సర్పంచ్ శ్రీజ, వార్డు సభ్యులు పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాద్యయుడు అనీల్ కుమార్, బాలికల ప్రధానోపాద్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉర్దూ మీడియం ప్రధానోపాధ్యాయుడు మల్లేశం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుడు లింగయ్య కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం గ్రామానికి చెందిన ములుగు మెడికల్ కాలేజీ వైస్ ప్రిన్సిపల్ ఆలం భిక్షపతిరావు, తండ్రీ లింగయ్య ఇటివల గత కొద్దిరోజుల క్రితం మరణించగా బుధవారం దశ దిన కర్మకు హాజరై లింగయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లుఅర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ములుగు నియోజకవర్గ, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ జడ్పీచైర్మన్ బడే నాగజ్యోతి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లవేల అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా నాయకులు మంచర్ల నాగేశ్వరరావు, బట్ట నాగేంద్ర, డిఇ వసంతరావు, కొమరం సిద్దు, దుర్గం రాజకుమార్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడాకులకు ప్రభుత్వం పెద్దపీట

## ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండలోని జేఎన్ఎస్ స్టేడియం ఆవరణలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సీఎం కప్ కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్యం, వ్యవసాయం తరువాత అత్యధిక ప్రాధాన్యత క్రీడలకే కేటాయిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడ క్రీడా కార్యక్రమాలు నిర్వహించినా క్రీడా శాఖ మంత్రి, సార్క్ చైర్మన్‌లను పంపిస్తూ క్రీడాకులను మరింత ఉత్సాహపరుస్తున్నారని పేర్కొన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి ఒక క్రీడాకారుడు కావడం వలన క్రీడలను బలోపేతం చేయడంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. క్రీడలు కేవలం వినోదం లేదా వ్యాయామానికి మాత్రమే పరిమితం కాకుండా ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు దారి తీస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. సీఎం కప్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభ వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి అశోక్, స్పెషల్ ఆఫీసర్ నంద కిషోర్ గౌడ్, అసోసియేషన్ మెంబర్లు సృజన్, కార్తీక్, రాజు, ఇతర అధికారులు, కోచ్‌లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో తనిఖీ



**ప్రజాపక్షం/శాయంపేట :** శాయంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూభారతి, సాదాబైనామా, జాతీయ రహదారులు, మీ సేవా సర్టిఫికెట్స్, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, తదితర రికార్డులను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. అదేవిధంగా మండలానికి సంబంధించి ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ఎస్ఐఆర్) మ్యాపింగ్ ప్రక్రియ ఎంతవరకు పూర్తయిందని తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ ను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్టిఫికెట్స్ త్వరితగతిన జారీ చేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. సర్టిఫికెట్స్ జారీ విషయంలో జాప్యం చేయకూడదని తెలియజేశారు. భూభారతి, సాదా బైనామా, రెవెన్యూ అంశాలపై జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డీఓ డాక్టర్ కన్నం నారాయణ, ఎంపీడీవో ఫణి చంద్ర, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్, సిపిఎం కూటమిని గెలిపించాలి

## ఎమ్మెల్యే మురళీ నాయక్



**ప్రజాపక్షం/మహబూబాబాద్ :** మానుకోట మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్, సిపిఎం కూటమి అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పిలుపునిచ్చారు. స్థానిక ఆర్తీ గార్డెన్ లో బానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ని సిపిఎం పార్టీ సభ్యుల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడారు. గత రెండేళ్లుగా ప్రజా కూటమి అధికరంలోకి వచ్చాక సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రవేశపెడుతోందని అన్నారు. గత మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ చైర్మన్, సిపిఎం పార్టీ వైస్ చైర్మన్ గా పని చేసి అభివృద్ధి చేసిన అనుభవం ఉందని మున్సిపాలిటీ ప్రజలు అలోచించి, మున్సిపాలిటీ భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకొని కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్, మాజీ డిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్య సోర్నపు సోమయ్య, ఆకుల రాజు, శెట్టి వెంకన్న, గుణగంటి రాజన్న, కుంట ఉపేందర్ ,సమ్మెట రాజమౌళి, తొడ్డేల రామ్మూర్తి, రావుల రాజు, చీపిరి యాకయ్య, హిమానాయక్, కుమ్మరి కుంట్ల నాగన్న. సిపిఎం నుండి పోటీ చేస్తున్న వార్డు సభ్యులు చాగంటి భాగ్యమ్మ, భానోత్ పద్మా సీతారాం, బానోతు బాబు, తేజవత్ వినోద పాల్గొన్నారు.

# జనసేన పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** జనసేన పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కష్టపడి పని చేయాలని జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ వెల్తూరి నగేశ్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డులో జనసేన అభ్యర్థి తూర్పాటి సతీశ్‌కు మద్దతుగా బుధవారం పట్టణంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జనసేన పోరాడుతుందని చెప్పారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ పట్టణ ప్రయోజనం కోసం మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థులను బరిలో దించారని అన్నారు. అనంతరం జనసేన అభ్యర్థి సతీశ్ మాట్లాడుతూ తాను గెలిస్తే వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని, ప్రజల కష్ట సుఖాల్లో తోడు ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ముఖ్య సలహాదారులు పస్తం లక్ష్మణ్, నాయకులు తోట శ్రీను, తూర్పాటి అశోక్, తూర్పాటి శ్రీను, తూర్పాటి సంపత్, సాగర్, నర్కుటి సారయ్య, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ

## రాష్ట్రంలోనే తొలి జిల్లాగా హనుమకొండ



**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ జిల్లాలో బూత్ లెవల్ ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఈ తరహా శిక్షణ కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లాలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించడం విశేషం. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన 244 మంది బూత్ లెవల్ ఏజెంట్లు, 26 మంది డివిజన్ అధ్యక్షులు, కార్పొరేటర్లు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ ఏజెంట్లు, బూత్ లెవల్ అధికారులతో (బిఎల్ఒలు) కలిసి తాజా ఓటర్ లిస్ట్ ఆధారంగా ఇంటింటికి వెళ్లి పరిశీలన చేయాల్సిందిగా సూచించారు. ఈ పరిశీలనలో ముఖ్యంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లు, మరణించిన ఓటర్లు, ఒక వ్యక్తికి ఒకటికి మించి ఓట్లు ఉన్న డబుల్ లేదా డూప్లికేట్ ఓటర్లను గుర్తించాల్సి ఉంటుందని అధికారులు వివరించారు. ఈ ప్రక్రియ రాబోయే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కు ముందస్తు సిద్ధతగా అత్యంత కీలకమని తెలిపారు.ఓటర్ లిస్ట్‌ను శుద్ధి చేయడం ద్వారా రాబోయే ఎన్నికల్లో పారదర్శకత, నిష్పక్షపాతత మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మార్గదర్శకాలు, సూచనల మేరకు ప్రతి బూత్ లెవల్ ఏజెంట్ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని కోరారు. ఎన్నికల సూపరింటెండెంట్ జగత్ సింగ్ ఈ శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ, కాజీపేట తహసీల్దారులు జి.రవీందర్ రెడ్డి, రాజు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు రాజు, మానస రాంప్రసాద్, విజయలక్ష్మి సురేందర్, డివిజన్ అధ్యక్షులు, బూత్ లెవల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అందని ప్రభుత్వ వైద్యం



**ప్రజాపక్షం/కన్నాయిగూడెం :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్‌లు, స్టాఫ్ నర్సులు, ఇతర సిబ్బంది సమయపాలన పాటించకుండా, అందుబాటులో లేకపోవడంతో కన్నాయిగూడెం మండలం ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి టాబ్లెట్లు సేవించగా కుటుంబీకులు స్థానికులు గమనించి అతడిని కన్నాయిగూడెం పీహెచ్‌సీ, స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా పీహెచ్ సీ లో ఒక ల్యాబ్ టెక్నిషన్ తప్ప వైద్యులు ఎవ్వరు లేకపోగా వైద్య సేవలు అందించే వకాశం లేకపోవడంతో దీంతో కంగు తిన్న టాబ్లెట్ సేవించిన అతని కుటుంబీకులు బాధితుడిని 108, సహాయంతో ఏటూరునాగారం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గతంలో పీహెచ్ సిలో అనేక చేదు అనుభవ సంఘటనలు జరిగినపట్టికి వైద్య సిబ్బంది నిర్లక్ష్య వైఖరి మారకపోవడంతో స్థానికులు మండల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత ములుగు జిల్లా కలెక్టర్ ప్రభుత్వ జిల్లా వైద్యఅధికారులు స్పందించి డ్యూటీలో ఉన్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూడాలని మండల ప్రజలకు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం

## పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య



**ప్రజాపక్షం/మంగపేట :** తెలంగాణ రాష్టంలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉండేది అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు. కమలాపురం గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షులు బేవార సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడుతూ, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేసిన వాఖ్యలను ఆత్మ పరిశీలన చేసుకోవాలి అని అన్నారు ములుగు జిల్లాలో పదేండ్లలో బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎం అభివృద్ధి చేశారో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసురుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నియోజకవర్గ, బ్లాక్ కాంగ్రెస్ మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఆలయ అర్చక పదోన్నతి స్వీకరించిన రాధాకృష్ణ



**ప్రజాపక్షం/కాళేశ్వరం :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో కుక్‌గా పదవీ బాధ్యతలు నిర్వహించిన రాధాకృష్ణకు ఎట్టకేలకు ఆలయ అర్చక పదవిలో పదోన్నతి లభించింది. ఈ మేరకు ఆలయ ఈఓ మహేష్ చేతుల మీదుగా బుధవారం రాధాకృష్ణ అర్చక పదోన్నతి ఉత్తర్వులు స్వీకరించారు. దేవస్థానంలో కుక్ ఉద్యోగిగా 1996 చేరిన రాధాకృష్ణ గత 7 సంవత్సరాలుగా స్వామి వారి నైవేద్యాల తయారీలో విశిష్ట సేవలు అందించిన ఆయన అర్చక పదవి పదోన్నతి పొందాడు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాశాఖాధికారి మహంకాళి బుచ్చయ్య అన్నారు. మండలంలోని చెర్లపాలెం ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థుల ఫొటోలతో కూడిన నూతన క్యాలెండర్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చిన్నతనం నుంచే లక్ష్యాన్ని ఎంచుకొని బాగా చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రోజారాణి, బోగ సంపత్, పి.శ్రీకాంత్, బి.యాకమధు, పి.యాకేందర్, సీఆర్‌పీ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ హయాంలోనే మున్సిపాలిటీని అభివృద్ధి చేశాం

## మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

**ప్రజాపక్షం/తొర్రూరు :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తొర్రూరును మున్సిపాలిటీగా ఏర్పాటు చేసి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు వార్డుల్లో పర్యటించారు. ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ఇంటింటికి వార్డు అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతుల పక్షాన నిలిచిన గొప్ప నాయకుడు కెసిఆర్ అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీలో నిలిచిన వార్డు అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతకు ప్రతిష్ట పునాది

ప్రజాపక్షం/కొండాపూర్:కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ ,తొగరిపల్లి, మాచేపల్లి, గ్రామాలలో మహిళా సమాఖ్య భవనాల నిర్మాణానికి అలాగే గంగారం ,అలియాబాద్ గ్రామంలో పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణానికి టీజీఐఐసి చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, భూమి చేశారు. ఈసందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలో ముందుండేలా ఆర్థికంగా బలోపేతం చేయడం లో డ్వాక్రా సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అలవేణి, నరసింహారెడ్డి, ఆత్మకమిటీ చైర్మెన్ వై ప్రభు ,గ్రామ సర్పంచ్, అనిల్ కుమార్ దివ్య ప్రశాంత్ గౌడ్, వార్యాలక్ష్మి, కిషన్ నాయక్, సర్పంచ్ ప్రవీణ్ వార్డు సభ్యులు మాజీ సొసైటీ చైర్మెన్లు శ్రీకాంత్, రెడ్డి, మాణిక్య రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, గ్రామస్తులు పార్టీ నాయకులు, వెంకటేశం గౌడ్, నర్సింలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అశోకలీల హ్యాండ్, టివిఎస్ ఎక్సెల్ ఢీ: ఒకరు మృతి

ప్రజాపక్షం/నిజాంపేట్:నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామంలో బుధవారం రోజున సాయంత్రం 5:00 గంటల సమయంలో చెల్మెడ గ్రామానికి చెందిన ఆకుల అంజయ్య, తన బామ్మర్ది అయినా ఆకుల తిరుమలయ్య కలిసి తిరుమలయ్య TVS XL No. TS35E7347 గలదానిపై నిజాంపేట వైపు నుండి చల్మెడ గ్రామం వైపు వెళ్తూ నగరం గ్రామ శివారులోని నస్కల్ వెళ్ళు రోడ్డు మలుపు వద్ద ఎదురుగా అశోక్ ల్యాలాండ్ ఆటో No. TG 35T2051 గుగులోత్ ప్రవీణ్ అను వ్యక్తి తన ఆటో ను నగరం తండా వైపు నుండి ఎదురుగా తన వాహనమును అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ తిరుమలయ్య నడుపుచున్న టీవీఎస్ ఎక్సెల్ ను ఢీకొట్టగా TVS XL వెనుకాల కూర్చున్న అంజయ్య చనిపోగా, తిరుమలయ్య కు కాలు విరిగి గాయాలు అయినట్లు అంజయ్య అన్న కిషన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నిజాంపేట యస్.ఐ రాజేష్ తెలిపినారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన....

ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో మహిళా సాధికారత,జంతుశాస్త్రం,హెల్త్ అండ్ హైజీన్ విభాగాల ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి దశమి హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ వి సుప్రియ హాజరైనారు. వారు మాట్లాడుతూ క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉందన్నారు. విద్యార్థులకు వ్యక్తి గత ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకొని సమస్య పరిష్కార మార్గాన్ని సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్,ఆధ్యాపకులు శ్వేత,సువర్ణదేవి,కిషోర్,హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



ప్రజాపక్షం/మద్దూరు/ ధూళ్మిట్ట : ఆపదలో నిరుపేదల కుటుంబాలకి అండగా నిలువడమే కాకుండా వైద్యం కోసం అన్ని రకాలుగా భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. ఉమ్మడి మద్దూరు, ధూళ్మిట్ట మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన నిరుపేదలు పలు అనారోగ్య సమస్యలతో వైద్యానికి పెద్ద మొత్తంలో ఖర్చులు కావడంతో తీవ్ర ఇబ్బందికి గురౌతున్నారని స్థానిక నాయకుల అభ్యర్థనతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్‌ను సంప్రదించగా వెంటనే స్పందించిన కిరణ్ గౌడ్ వారి గురించి ఎంపి చామల కిరణ్ కుమార్ తో మాట్లాడి సిఎంఆర్ఎఫ్ ద్వారా, 3లక్ష 20వేల రూపాయలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డికి, నాగపురి కిరణ్ కుమార్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారికి జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మద్దూరు గ్రామశాఖ అధ్యక్షులు షౌకత్ అలీ, ఆ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా..



ప్రజాపక్షం/శివ్వంపేట : శివ్వంపేట ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఉపాధిహామీ నిధులతో చేపట్టిన పాఠశాల ప్రహరిగోడ నిర్మాణాలకు శివ్వంపేట, ఉసిరికపల్లి గ్రామాలలో సర్పంచ్‌లు సుజాతకృష్ణారెడ్డి, రాజిపేట వెంకటేశ్వర్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని దాదాపు 40 పాఠశాలల ప్రహరీలు, వాష్‌రూముల నిర్మాణాలకు ఉపాధి నిధుల నుంచి రూ. 3కోట్ల95 లక్షలతో పనులు చేపడుతున్నట్లు ఆమె అన్నారు. విద్యార్థుల రక్షణ కోసమే ప్రహరిగోడల నిర్మాణం చేపడుతున్నామని, గ్రామాలలో అతి త్వరలోనే గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ, మహిళా సమాఖ్య భవనాల నిర్మాణాల కోసం పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. అసంపూర్తిగా మిగిలిన పనులతో పాటు మిగిలిన ఉన్న దొంతి రోడ్డు నిర్మాణానికి కూడా నిధులు మంజూరు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీకోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మకమిటి మాజీ చైర్మన్ గౌరె వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, ఏపీఓ అనీల్, సర్పంచ్‌లు సుజాతకృష్ణారెడ్డి, వెంకటేశ్వర్, ప్రవీణ్‌గౌడ్, అశోక్‌రెడ్డి, ఉపసర్పంచ్‌లు గుర్రం సురేందర్‌రెడ్డి, ఇసుగారి మల్లేశ్, గూడురు యాదాగౌడ్, తూము కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ, నిస్వార్థానికి పెద్దపీట వేయండి



ప్రజాపక్షం/గజ్వేల్:మున్సిపల్ పరిధిలో నిజాయితీకి, నిస్వార్థానికి పెద్దపీట వేయాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణ ప్రధాన వీధుల గుండా పార్టీ శ్రేణులు ర్యాలీ నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. గజ్వేల్ పట్టణ అభివృద్ధి తో పాటు పేదలకు నిరంతరం అందుబాటులో ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా నర్సారెడ్డి కోరారు. ఆశతో కాకుండా ఆశయంతో పనిచేస్తున్న కాంగ్రెస్ సీనియర్లను అభ్యర్థులుగా ప్రకటించగా, వారి గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కష్టపడాలని సూచించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కమిషన్లు వచ్చే భవనాలకే పరిమితం కాగా, కష్టసుఖాలు చెప్పుకునేందుకు వెళ్లే పేదలకు ఫాంహౌజ్ గేట్లు మూసి ఉంటాయని ఎద్దేవా చేశారు. అయితే కెసిఆర్ బినామీలు గజ్వేల్‌ను దోచుకుంటుండగా, తెలంగాణ సెంటిమెంట్ పేరుతో మరోసారి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నట్లు ఆరోపించారు. రాష్ట్రంలో అధికారం ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, త్వరలోనే మల్లన్న సాగర్ నిర్వాసితులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి చర్చలు జరపనున్నట్లు చెప్పారు. అయితే గజ్వేల్ పట్టణ అభివృద్ధితో పాటు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ఇప్పటికే వివిధ పథకాల ద్వారా సీఎం రేవంత్ రెడ్డి రూ.1000 కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు వివరించారు.

## వ్యయ పరిశీలకుల తనిఖీకి రికార్డులతో హాజరు కావాలి

### జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్

ప్రజాపక్షం/సంగారెడ్డి:మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల ప్రధాన ఖర్చులకు సంబంధించిన ప్రతి రూపాయిని నిబంధనల మేరకు ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాకేష్ స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు అభ్యర్థులు , వారి అధికారిక ప్రతినిధులు, ఎన్నికల ఖర్చులపై నిర్వహించే పరిశీలనకు మూడు సార్లు తప్పనిసరిగా హాజరు కావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గుమ్మడిదల ,గడ్డపోతారం, ఇంద్రేశం, ఇస్నాపూర్ ,సంగారెడ్డి ,సదాశివపేట, కోహిర్, అందోల్ ,జహీరాబాద్, నారాయణఖేడ్ ,జిన్నారం, మున్సిపాలిటీలకు సంబంధించిన అభ్యర్థుల ఎన్నికల ఖర్చులకు రికార్డులను మొదటి విడత, ఫిబ్రవరి,5వ తేది. రెండవ విడత ఫిబ్రవరి 7న, మూడవ విడత ఫిబ్రవరి 9న పరిశీలించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పరిశీలన ఆయా తేదిలలో సంబందిత మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్య నిర్వహించబడుతుందని తెలిపారు. అభ్యర్థులు, వారి ప్రతినిధులు ఎన్నికల లపై ఖాతా నిర్వహణ రిజిస్టర్లు, బిల్లుల, వోచర్లు, ఇతర సంబంధిత డాక్యుమెంట్లతో పరిశీలకుల ముందు ఆయా తేదిలలో తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికలలో అభ్యర్థికి అనుమతించ బడిన గరిష్ట వ్యయ పరిమితి (రూ. ఒక లక్ష) మాత్రమేనని తెలిపారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ప్రతి ఖర్చును ఖచ్చితంగా తమ ఖర్చుల ఖాతాలో నమోదు చేయాలని స్పష్టం చేశారు.

## మహిళ కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన

ప్రజాపక్షం/హుస్నాబాద్: హుస్నాబాద్ అభివృద్ధిని చూసి ఓటు వేయండి కారు గుర్తుపై ఓటు వేసి బిఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌బాబు ఓటర్లను కోరారు. బుధవారం ఆయన హుస్నాబాద్ పట్టణంలో 1, 11 , 12, 13 , వార్డుల్లో ఇంటింట ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సతీష్‌బాబు మాట్లాడుతూ అభివృద్ధి బిఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధే తప్ప ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపనలు తప్ప ఏ ఒక్క పని కూడ పూర్తి చేయలేదన్నారు. బిఆర్ ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిమాత్రమే కనిపిస్తుందని ,పట్టణంలో అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలుపూర్తి చేసిన ఘనత మాదేనని ఓటర్లకు తెలిపారు. పెదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అన్ని వర్గాలకు చేయూతనిచ్చిందని అన్నారు. కె సీ ఆర్ మళ్లీ అధికారంలోకి రావాలంటే మీరు అందరు బిఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కొరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు ఏళ్ల కావస్తున్న ఇంత వరకు ఫింఛన్లు పెంచలేదని ,రైతులకు రుణమాఫికాలేదు, రైతుభరోసే రాలేదు, రైతులకు ఎరువులు దొరకని పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు. మళ్లీ కె సి ఆర్ అధికారంలో కి వస్తే తప్ప పెదల కష్టాలు తీరవని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరు కారుగుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కొరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

ఫోటో రైటప్

## కారణాలు చెప్పొద్దు ... కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని రండి

ప్రజాపక్షం/సంగారెడ్డి:నాకు కారణాలు చెప్పొద్దు ... కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకొని రండని తనకు కలవడానికి వచ్చిన అభ్యర్థులు స్థానిక నాయకులకు జగ్గారెడ్డి దిశానిర్దేశం నిర్దేశం చేసారు. 38 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే సిఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి వార్డులను అభివృద్ధి చేస్తానని , అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేయిస్తానని తెలిపారు. రామ్ నగర్ అభ్యర్థి శ్రీకాంత్ గౌడ్ ,శివుడికి కో ఆప్షన్ సభ్యుడిగా అవకాశం కల్పిస్తానని ఐదేళ్ల తరువాత సిద్దు రామ్‌నగర్, అభ్యర్థి ఇది ఫైనల్, మీ వార్డులో ఉన్న అభ్యర్థులను గెలిపించడంతో పాటు మిగతా వార్డులో పరిచయం ఉన్న వాళ్లను కూడా గెలిపించేలా ప్రచారం చేయండి అని అన్నారు. ఎన్నికల తరువాత కారణాలు చెప్పొద్దు అభ్యర్థులను గెలిపుచుకొని రావడమే మీ బాధ్యత అని తెలిపారు. అందరూ కలిసి కట్టుగా పని చేయండి 38 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి 5 వ వార్డుకు చెందిన ఆమెర్ బేగ్‌కు కో ఆప్షన్ సభ్యుడిగా అవకాశం ఇస్తాను. ఆ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించుకొని రావాలని ఆమెర్ బేగ్ కి చెబుతున్నానని జగ్గారెడ్డి తెలిపారు.

## బిఆర్ఎస్, బిజెపి నాయకుల మాయ మాటలు నమ్మొద్దు



ప్రజాపక్షం/నర్సాపూర్:మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి నాయకుల మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి అన్నారు. బుధవారం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డులో, ఐదవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మాచునూరి లక్ష్మి రాజు యాదవ్ ను గెలిపించాలని గడపగడప తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు శివాలయం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఓట్ల కోసం వస్తే నర్సాపూర్ అభివృద్ధి కోసం ఏమి చేశారని మీకు ఎందుకు ఓటు వేయాలని వారిని ప్రశ్నించాలని ఆయన ప్రజలకు సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ప్రస్తుతం జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపిస్తేనే నర్సాపూర్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, మండల అధ్యక్షులు మల్లేష్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, నాయకులు మల్లేష్ యాదవ్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే పిల్లల ఎదుగుదల..



ప్రజాపక్షం/మద్దూరు/ ధూళిమిట్ట : పౌష్టికాహారంతోనే పిల్లల ఎదుగుదలకు దోహదపడుతుందని కార్యక్రమంలో బైరాన్‌పల్లి గ్రామ సర్పంచ్ బర్మ రాజ మల్లయ్య అన్నారు. బుధవారం ధూళిమిట్ట మండలం బైరాన్‌పల్లి గ్రామంలో అంగాన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో అన్నప్రాసన ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా 6 నెలల పిల్లలకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. అనంతరం అన్నప్రాసనాలు, అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిద్ధులు, వెంకటిరెడ్డి, వివేక్‌తో పాటుగా అంగన్‌వాడీటీచర్లు, ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ 17,18 వార్డుల్లో బిఆర్ఎస్ ముమ్మర ప్రచారం

ప్రజాపక్షం/మెదక్:మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా కేంద్రంలోని 17,18 వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు బట్టి లలిత టికీ శంకర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బట్టి జగపతి, పార్టీ శ్రేణులతో కలిసి రెండు వార్డులలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు సమస్యలు పరిష్కరించి, ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తామని తెలిపారు. మాయ మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీని నమ్మొద్దని, బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేందర్, సంతోష్, నరేష్ కిట్టు, మార్కుల్, ఆయూబ్, మహ్మద్, మన్సూర్, సాబీర్, సోను, నాచకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థి శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం

ప్రజాపక్షం / గజ్వేల్:బిఆర్ఎస్ పార్టీ టికెట్ దక్కకపోవడంతో 20 వ వార్డు నుండి అత్తెల్లి శ్రీనివాస్ గుప్త బరిలో నిలిచారు. ఈ మేరకు ఆయన బుధవారం తన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించగా, వార్డు అభివృద్ధి కోసం తనను ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. గంతలో వార్డు సభ్యులుగా పని చేసిన అనుభవం ఉన్న తనకు, ప్రజల కష్ట సుఖాలు తెలుసని స్పష్టం చేశారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలు పరిష్కరించగా, తన వార్డులోని పేదల అభ్యున్నతి కోసం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ప్రతిక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటున్న తనను గెలిపిస్తే రెట్టించిన ఉత్సాహంతో పేదల కష్టసుఖాలలో భాగస్వామి అవుతానని పేర్కొన్నారు. తాను ఆశతో కాకుండా ఆశయంతో పనిచేస్తుండగా, నిస్వార్థంగా, నిజాయితీగా పని చేస్తూ 20 వ వార్డును అన్ని రంగాల్లో తీర్చిదిద్దడమే తన ముందున్న ప్రధాన లక్ష్యమని వివరించారు.

## చలి ప్రభావంతో వరి పంటలో ఎదుగుదల లోపించింది

### రైతులు పొలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి... మండల వ్యవసాయ అధికారి బి శ్రీనాథ్



ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్: యాసంగి వరి నాట్లు ముందస్తుగా వేసిన లోతట్టు పైరుల్లో చలి ప్రభావంతో పంట ఎదుగుదల కుంటుపడిందని రైతులు వెంటనే పొలంలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సిద్దిపేట అర్బన్ మండల వ్యవసాయ అధికారి బి శ్రీనాథ్ అన్నారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలంలోని రంగధాంపల్లి గ్రామంలోని వరి పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందరందా ఆయన మాట్లాడుతూ డిసంబర్,జనవరి మొదటి వారంలో నాటిన వరి పైరుల్లో ఎదుగుదల కుంటుపడిందని,నాచు సమస్య అధికంగా ఉందని,రైతులు పొలంలో నీటిని తొలగించి ఆరబెట్టాలని,పొలంలో చేయాడించడం వలన వేరు వ్యవస్థకు గాలి,వెలుతురు,పోషకాలను స్వీకరించే పెరిగి పైరువృద్ధి చెందుతుందన్నారు. అలాగే లోతట్టు మాగానులలో 300gr మాంకోజబ్,కార్బండిజం మిశ్రమాన్ని పిచికారి చేయడం వలన వేరు వ్యవస్థ గట్టిపడి పోషకాలను తీసుకొనే సామర్థ్యం పెరిగి పైరు బాగా వృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం వరి పైరుల్లో కాండం తొలుచు పురుగు ఉధృతి అధికంగా ఉందని,తెలికపాటి నేలల్లో జింక్ సూక్ష్మ దాతు పోషకం లోపాలు గమనించామన్నారు. రైతులు తక్షణమే క్లోరాంత్రినిలిప్రోల్ 60ml మందుతోపాటు 200mlజెనట్రాతో కలుపుకొని లేదా 400gr కార్టప్ హైడ్రోక్లోరైడ్ ఎకరానికి 8 నుండి 10పంపులకు కలుపుకొని పిచికారి చేయాలన్నారు. ఎకరాకు 2530కిలోల యూరియాకు 300gr మాంకోజబ్,కార్బండిజం కలుపుకొని చల్లుకోవాలని సూచించారు. ప్రస్తుతం నాట్లువేస్తున్న రైతులు చివరి దుక్కిలో 20.20.0.13కి బదులుగా NPK కాంప్లెక్స్ ఎరువులు 143514,123216 వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ పవన్,రైతుబంధు సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు వంగ నాగిరెడ్డి,రైతులు పాల్గొన్నారు.

## ఏడుపాయల జాతరను విజయవంతం చేయండి

### సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ప్రజాపక్షం/పాపన్నపేట:ఏడుపాయల జాతరను అధికారులు సమన్వయంతో. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. బుధవారం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి జాతర పరిసర ప్రాంతాలను పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు 3 రోజుల పాటు ఏడుపాయల జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఏడుపాయల అమ్మవారి క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రంగా అమ్మవారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. జాతర కు ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, జాతరకు ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు. భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. వైద్య క్యాంపులు నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలన్నారు. అధికారులు నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు. 150మంది గజ ఈతగాళ్లు ,అగ్నిమాపక వాహనాలు, 5 ప్రదేశాలలో హెల్త్ క్యాంప్ లు, నాలుగు 108 అంబులెన్సులు,లక్ష వో ఆర్ ఎస్ ప్యాకెట్ లు అందుబాటులో ఉండాలన్నారు. గద్ద బస్టాండ్ నుండి 10 ఉచిత మినీ బస్సులు తిరుగుతాయి తెలిపారు. బందోబస్తు 829 పోలీసులతో ఏర్పాటు చేశారన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, నాగ్సన్‌పల్లి సర్పంచ్ సుశీల, ఆలయ కార్య నిర్వహణ అధికారి, వీరేశం, తహ సిల్దార్ సతీష్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ చేస్తా గ్రామాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతా



ప్రజాపక్షం/కొల్చారం:కొల్చారం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవ చేస్తూ గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ తెలిపారు. బుధవారం కొల్చారం మండలం రాంపూర్ గ్రామంలో మాట్లాడుతూ ఆలయాల వద్దకు కరెంటు సరఫరా తో పాటు గ్రామంలో మురికి కాలువల మరమ్మత్తులు తోపాటు సిసి రోడ్లు ఇరువైపులా మట్టి వేషయమని పేర్కొన్నారు. ప్రజల దాహార తీర్చేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు తో పాటు తన సొంత డబ్బులతో ప్రజలకు సేవ చేస్తానని తెలిపారు. గ్రామంలో విద్యుత్ స్తంభాలకు ఎల్ ఈడి బల్బులు బిగించామన్నారు. ప్రభుత్వం నుంచి విడుదలైన అభివృద్ధి పనులు కూడా వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పది లక్షల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రజలు నమ్ము కాన్ని మమ్ము చేయకుండా ప్రజల మధ్యనే ఉంటూ ప్రజాసేవ చేయడమే నా లక్ష్మన్నారు. ఏది ఏమైనా ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు నా సొంత డబ్బులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానన్నారు నల్ల పోచమ్మ గుడి వద్దకు కరెంట్ సరఫరా లేకపోవడంతో గత పది సంవత్సరాల నుంచి గ్రామస్తులు గతంలో పాలించిన సర్పంచులను అడిగిన పట్టించుకోలేదని తెలిపారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి ఐదు స్తంభాలు వేసామన్నారు. విద్యార్థులకు ఇబ్బందులు కలవకుండా సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫారం వేరే చోటికి మార్చి గుడికి కరెంటు సరఫరా చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు బాలమణి మధు, రాందాస్, గోవర్ధన్ రెడ్డి, విట్టల్ రెడ్డి, సాయిరాం, రవి ముదిరాజ్, విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ సంగమేశ్వర్ రెడ్డి తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కెసిఆర్, హరీష్‌రావు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన గ్రామస్తులు

ప్రజాపక్షం/సిద్దిపేట: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా రంగనాయకసాగర్ నుండి చిన్నకోడూరు మండలం మెట్టుపల్లి గ్రామానికి నీళ్లు పంపింగ్ చేయించినందుకు గ్రామస్తులు బుధవారం మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఇటీవల మాజీ మంత్రి హరీష్‌రావు చిన్నకోడూరు పర్యటనకు వెళ్లినప్పుడు మెట్టుపల్లి గ్రామస్తులు తమ గ్రామానికి కాళేశ్వరం నీరు పంపింగ్ రావటం లేదని దృష్టికి తీసుకెళ్లగా సత్వరమే ఎమ్మెల్యే హరీష్‌రావు సంబంధిత ఇరిగేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి నీళ్ల వచ్చేలా చొరవ తీసుకోవాలని సూచించారు. అధికారులు సలంద్రి మెట్టుపల్లి గ్రామస్తులు కాల్వల ద్వారా పంట పొలాల నీళ్లు వచ్చాయన్నారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్,సర్పంచ్ తిరుపతిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కనకరాజు. మాజీ వైస్ ఎంపిపి పాపయ్య. చిన్నకోడూరు సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఉమేశ్, శంకర్, సీనియర్ నాయకులు జంగిటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ప్రజాపక్షం/శివ్వంపేట : ప్రయివేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందించే సీఎంఆర్ఎఫ్ చెక్కులతో ఎంతో మేలు జరుగుతుందని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి అన్నారు. మండలంలోని ఉసిరికపల్లి గ్రామానికి చెందిన కోట నాగభూషణం, గుర్రం బుచ్చమ్మ, గుర్రం లక్ష్మికి ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ సుజాతకృష్ణారెడ్డి, గుర్రం సురేందర్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీ కోఆప్షన్ మన్సూర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రమణాగౌడ్, మాజీ ఆత్మకమిటి ఛైర్మన్ గొరెవెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు తూము కృష్ణారావు, మర్రి మహేందర్‌రెడ్డి, చండి సర్పంచ్ ప్రవీణ్‌గౌడ్, నవాబ్‌పేట సర్పంచ్ అశోక్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నల్ల బాల్‌రాజ్, బాబురావు, బీసీ సెల్ మండల అధ్యక్షులు అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వార్డు అభివృద్ధి కోసం కారు గుర్తుకే ఓటు వెయ్యండి

ప్రజాపక్షం/మెదక్: మెదక్ లోని 23 వ వార్డు అభివృద్ధి జరగాలంటే కారు గుర్తు కు ఓటు వేయాలని బిఆర్ఎస్ అభ్యర్థి శృతి సంతోష్ లు బుధవారం 23 వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి మాట్లాడుతూ కారు గుర్తును గెలిపిస్తే వార్డులో ఐదు సంవత్సరాల పాటు ఉచిత మంచినీటిని సరఫరా చేస్తామని అలాగే వార్డులో ఆడబిడ్డ వివాహం జరిగితే 20వేల రూపాయలు అందిస్తామని, వీటితో పాటు వార్డు లో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియల నిమిత్తం 5వేల రూపాయలతో పాటు టెంట్ హౌస్ సామాగ్రి ఉచితంగా అందించనున్నట్లు పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి జరగాలంటే కారు గుర్తు కు ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. వారి వెంట మాజీ కౌన్సిలర్ గోవింద్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

ప్రజాపక్షం/రామాయంపేట, అభివృద్ధికి పట్టం కట్టే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మైపాల్‌రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుదవారం రామాయంపేట మున్సిపల్ పరిధిలోని 10వ వార్డులో ఎనిశెట్టి శ్రీవాణి అశోక్‌గుప్తాకు మద్దతుగా వార్డులో ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా ప్రజలతో మమేకమై వారి సమస్యలు అడుగుతు ముందుకు సాగారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. శ్రీవాణి అశోక్ ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేశారు. వార్డులో ఆడపిల్ల వివాహానికి 11వేల రూపాయల నగదు, ఆపద సమయాల్లో 5వేల ఆర్థిక సహాయం, మురికికాల్వలు, సీసీ రోడ్లు నిర్మాణం చేపడుతామని హామీలు ఇచ్చారు. అంతకు ముందు 3వ వార్డు, 1వ వార్డు, 9వ వార్డు, 10,11 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట పార్టీ నాయకులు గజవాడ నాగరాజు, సరాపు యాదగిరి, దేమె యాదగిరి, చింతల స్వామి, విప్లవ్‌కుమార్, చిలుక స్వామితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బృందం పరిశీలించింది

### మరమత్తులు ఎప్పుడు..?

**ప్రజాపక్షం/నిజాంపేట్:** గత వర్షాలకు దెబ్బ తిన్న నందిగామ 765 డీజీ రోడ్డు పై వంతెన, మల్కచెరువు మత్తడి రహదారి నేటికి పునర్ని ర్మాణానికి నోచుకోలేదు. అధికారులు తాత్కా లిక మరమత్తులు చేసినా, శాశ్వత పరిష్కారం లభించలేదు. కేంద్ర బృందం వచ్చి నష్టాన్ని పరిశీలించిన పనులు ప్రారంభం కాకపోవడం పై స్థానికులు మండిపడుతున్నారు. నిజాం పేట నస్కల్ గ్రామాల మధ్య ప్రయాణం నరక ప్రాయంగా మారిందని, వెంటనే నూతన బ్రిడ్జి ఏర్పాటు ఏర్పాటు చెయ్యాలంటున్నారు.

## శేరిపల్లిలో విద్యార్థుల శ్రమదానం

**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ పట్టణంలోని నాగార్జున డిగ్రీ కళాశాలకు చెందిన 40 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు బుధవారం వర్గల్ మండలం శేరిపల్లిలో శ్రమదానం చేశారు. గ్రామ సర్పంచ్ పావని మోహన్ రెడ్డి ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం చేపట్టగా, గ్రామంలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగిం చారు. ముఖ్యంగా గ్రామ ప్రజలు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వా లని సూచించారు. స్వచ్ఛమైన త్రాగునీటిని సేవించాలని, ఆరోగ్య పట్ల ప్రతి ఒక్కరూ అవ గాహన కలిగి ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బీరయ్య తదిత రులు పాల్గొన్నారు.

## ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటే కఠిన చర్యలు....

**ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:** సిద్దిపేట పట్టణ కేంద్రంలోని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వం నుండి అన్ని అనుమతులు పొందిన తర్వాతనే పాఠశాలలను ప్రారంభించాలని,అనుమతులు లేకుండా ఏ పాఠశాలలోనైనా ముందుగా అడ్మిషన్లు గానీ,ప్రచారం చేస్తే ప్రభుత్వ పరంగా కఠిన చర్యలు ఉంటాయని సిద్దిపేట అర్బన్ మండల విద్యాధికారి రాజప్రభాకర్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల పేరులో నేష నల్,ఇంటర్నేషనల్,కాన్సెప్ట్ తదితర పేర్లను జోడించరాదని,అనుమతులు రాకుండానే ఏర్పాటు చేసిన హోర్డింగ్‌లు,ఫ్లెక్సీలు,బ్యానర్లు తదితరాలను వెంటనే తొలగించాలని హెచ్చరిం చారు. జిల్లా కలెక్టర్,డిఇఒ ఆదేశాలకు విరు ద్ధగా ఏ పాఠశాలనైనా ప్రవర్తించినట్లయితే వారిపై చట్ట ప్రకారం చర్యలుంటాయన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపుపై దీమా...

**ప్రజాపక్షం/రామాయంపేట:** మున్సిపాలిటి ఎన్నికల్లో 10వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి మ ద్దెల మాదవి రమేష్ గెలుపుపై దీమా వ్యక్తం చే స్తున్నారు. ప్రచారంలో ప్రజల నుండి వస్తున్న స్పందనతో వారు మరింత జోష్‌లో ఉన్నారు. వార్డు సమస్యల పరిష్కారానికి తాము ఇస్తున్న హామీలకు ప్రజలు మద్దతు ప్రకటిస్తున్నారని తెలిపారు. ఇంటింటా తిరుగుతూ ఓట్లు అభ్య ర్థిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత హామీ లను నమ్మవద్దని ప్రజలకు వివరిస్తున్నారు. కాంగ్రెస్ పాలనలో 6 గ్యారంటీలు, 420 హామీల అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి మినహా ఏ ఒక్క పని చేపట్టలేదని విమర్శించారు. అప్పటి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజల మనస్సుల్లో నిలిచిపోయాయన్నారు.

## వివక్ష లేకుండా సమానత్వం సమాజాన్ని నిర్మించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/పాపన్నపేట:** వివక్ష, అసమానతలకు తావు లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యమని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. సమాజం లోని ప్రతి వర్గానికి సమాన హక్కులు, సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఫిబ్రవరి 4న తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని అధికారికంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఏడుపాయల హరిత హోటల్ లో బుధవారం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నగేష్,లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందన్నారు. దళితులు, గిరిజనులు, వెనుకబ డిన తరగతులు, మైనారిటీలు, మహిళలు, దివ్యాంగుల అభ్యున్నతికి అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులు, సమానత్వం, సోదరభావం వంటి విలువలను ప్రతి పౌ రుడు ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందన్నారు. ఈ సందర్భంగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞను చేయిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్‌డిఓ రమాదేవి,జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు తొత్తుగా మారుతున్న స్టేట్ సిలబస్

**ప్రజాపక్షం/నర్సాపూర్:** ముందస్తు అడ్మిషన్లు ప్రారంభిం చిన పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మెదక్ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్ మాట్లా డుతూ నర్సాపూర్ కేంద్రంలో వివిధ పాఠశాలలు స్టేట్ సిల బస్ పేరుతో ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించిన ఏమాత్రం చర్యలు తీసుకోవడంలేదని అన్నారు ఈఉన్నటువంటి పాఠ శాలలు సి బి ఎస్ సి పేరుతో అడ్మిషన్లు ప్రారంభించిన ఎలాంటి చర్యలు తీసుకొని ఎంఈఓ తారా సింగ్ ఇప్పటికే గత వారం రోజుల నుంచి అడ్మిషన్స్ ప్రారంభించిన అక్షర ప్లానెట్ స్కూల్ అలాగే శ్రీ వాత్సల్ గురుకుల స్కూల్ నందిని స్కూల్ ఇలా స్టేట్ సిలబస్ పేరుతో ముందస్తు ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించడం సరికాదు మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీవత్సవ గురుకుల పాఠశాలపై ఎంఈఓ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు గతంలో సీబీఎస్ఈ పర్మిషన్ లేకుండా ప్రచారం చేసిన ఎంఈఓ దృష్టికి తీసుకె ళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఇప్పటికి ఆ పాఠ శాలకు సీబీఎస్సీ పర్మిషన్ లేకుండా ఉందని చెప్తూ వస్తున్న ఎంఈఓ సీబీఎస్ఈ పర్మిషన్ లేకుండా పర్మిషన్ ఉంది అంటూ ముందస్తు అడ్మిషన్లు ప్రారంభించిన శ్రీ వస్తల్ గురుకుల పాఠశాలపై చర్యలు తీసుకోవాలి. అలాగే మండ లంలో ఉన్నటువంటి వివిధ పాఠశాలలు ముందస్తు అడ్మి షన్లు తీసుకున్న ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదు. తక్షణమే మండలంలో ఉన్న ముందస్తు అడ్మిషన్లు ప్రారం భించిన పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి.

## పదేండ్లు బిఆర్ఎస్ ప్రజలను మభ్య పెట్టింది





**ప్రజాపక్షం/మెదక్:** పదేండ్లు బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజ లను మభ్య పెట్టి పరిపాలన చేసిందని జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం హామీలన్నీ అమలు చేస్తామని, రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించి చెప్పాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. బుధవారం మెదక్ జిల్లా కేంద్రానికి పర్యటనకు వచ్చిన ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట స్వామి, ఎమ్మెల్యే రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంతరావు, డీసీసీ అధ్య క్షులు ఆంజనేయులు గౌడ్ తో కలిసి పట్టణంలోని 30 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎన్నికల్లో పోటీ చేస్తున్న అరునార్తి వెంకట రమణ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిం చారు. అనంతరం మంత్రి ఎన్నికల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. పదేండ్లు డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇస్తామని గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నామని తెలిపారు. మెదక్ నియోజకవర్గానికి రూ 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఇచ్చామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తేనే తాము పైనా కొట్లాడి పనులు చేస్తామన్నారు. మెదక్ లో కాంగ్రెస్ జెండా ఎగరేయ్యాలని సూచించారు. ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే హన్మంత రావు లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండతో, జిల్లా మంత్రి ఆధ్వర్యంలో నియోజ కవర్గానికి రూ 2000 కోట్ల పనులు చేశామన్నారు. గత పాలకులు లక్షల కోట్లు సంపాదించుకున్నారని మండిప డ్డారు. నిధులన్నీ సిద్దిపేట కు, గజ్వేల్‌కు, సిరిసిల్ల కు మాత్రమే ఇచ్చారని తెలిపారు. మెదక్ నియోజకవర్గంలో గతంలో రెండువేల బోర్లు వేశామని చెప్పారు. సొంత డబ్బు లతో ఎవరు పని చేస్తారో చెప్పండి, మెదక్ లో హరీష్ రావు ఆటలు చెల్లవన్నారు. బిఆర్ఎస్ వాళ్ళు డెవలప్మెంట్ కు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏది ఏమైనా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే అధికారమ న్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గంగాధర్, మున్సిపల్ మాజీ చైర్మన్ చంద్రపాల్, నాయకులు రాగి అశోక్, శంకర్, నరేష్ గౌడ్, కృష్ణ తో పాటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రికని జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/టేక్మల్:** ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా రిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్ర దం చేయాలని సిఐటియూ జిల్లా కోశాధికారి నర్సమ్మ పిలు పునిచ్చారు. బుధవారం ధ్రవారం మండలంలో గ్రామ పంచాయతీ కార్మికులు మండల ఎంపీడీఓ కార్యాలయ ంలో హరిచంద్, మధ్యాహ్న భోజన కార్మికులు మండల వి ద్యాధికారి సుజాత కు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా నర్సమ్మ మాట్లాడుతూ, కార్మికులు పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడు లను అమల్లోకి తీసుకువచ్చిందని విమర్శించారు. ఈ చట్టాల వల్ల కార్మికులు కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ తది తర హక్కులను సాధించుకున్నారని, ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ యజమానులకు అనుకూలంగా లేబర్ కోడు లను తీసుకువచ్చి కార్మికులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని అన్నారు. అలాగే గ్రామ పంచాయతీ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, యూనిఫాం, సబ్బులు, నూనెలు, బెల్లం, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ.26,000 చెల్లించ డంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసమే ఫిబ్రవరి 12న సార్వత్రిక సమ్మె జరుగుతుం దని, మండలంలోని కార్మికులందరూ తప్పకుండా పాల్గొ నాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సదానందం, సాయిలు, నాయక్, పుల్లెందర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారుల ''ప్రతిభను ప్రోత్సహించడానికి 'సిఎం కప్''

**ప్రజాపక్షం/మద్దూర్/ధూళ్మిట్ట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రా మీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించి, రాష్ట్ర, జాతీయ స్థాయిలో వారి ప్రతిభను చాటడానికి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుం దే సీఎం కప్ అని ధూళ్మిట్ట గ్రామ సర్పంచ్ గునుకుల లీలాజగన్‌మో హన్‌రెడ్డి, జాలపల్లి గ్రామ సర్పంచ్ చెట్కూరి కమలాకర్ యాదవ్, ధూళ్మిట్ట ఉప సర్పంచ్ తుపాలపురం రాజులు పేర్కొన్నారు. బుధవా రం ఉమ్మడి మద్దూరు, ధూళ్మిట్ట మండలకేంద్రాలలో స్థానిక నాయ కులు అధికారులతో కలిసి వారి చేతులమీదుగ ఆట్ల హసంగా ప్రార ంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ క్రీడా కారులకు వేసవిలో ఇది చక్కని అవకాశం అని, ఉమ్మడి ధూళ్మిట్ట, మద్దూరు మండలాలకి రాష్ట్ర స్థాయిలో కప్ తీసుక రావాలని అన్నారు. క్రీడాకారులకు సకల సౌకర్యాలను కల్పించినట్లు వారు తెలిపారు. ఇందుకోసం అధికారులు క్రీడాకారులకు ఏలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్యా రమేష్, బర్మ రాజమల్లయ్య, వివిధ గ్రామాల కార్యదర్శులు, ధూళ్మిట్ట జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు ఎ. కరుణాకర్ రెడ్డి, పీడీ సతీష్ కుమార్, వివిధ పాఠ శాలల పీఈటీలు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందా లంటే కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కార్మిక శా ఖ మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధ వారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ నర్సాపూర్ రూపురేఖలు మారాలంటే కాంగ్రెస్ బలపరిచిన కౌన్సిలర్ అ భ్యర్థులను గెలిపించి నర్సాపూర్ మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేలు అన్నారు. అనంతరం ఎన్జీవో కాలనీలో రెండు, మూడు వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మల్లేశం, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, కౌన్సిలర్ అభ్యర్థులు పైడి శ్రీధర్ గుప్తా, సుధీర్ గౌడ్, దావుద్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా తెలగాణ సామాజిక న్యాయ దినోత్సవం




**ప్రజాపక్షం/సంగారెడ్డి:** వివక్ష అసమానతలకు తావు లేకుండా సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే తెలంగాణ సామా జిక న్యాయ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యమని అడిషనల్ కలెక్టర్ మాధురి పేర్కొన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమాన హక్కులు ,సమాన అవకాశాలు, కల్పించడమే లక్ష్యంగా ఫిబ్రవరి 4న తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని అధికారికంగా జరుపు కుంటున్నట్లు తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుదవారం వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాధురి మాట్లాడుతూ సామాజిక న్యాయం అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని ,సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుంద న్నారు. దళితులు, గిరిజనులు ,వెనుకబడిన తరగతులు, మైనారి టీలు, మహిళలు ,దివ్యాంగుల అభ్యున్నతికి అందరూ సమన్వ యంతో పనిచేయాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులు సమానత్వం,సోదరభావం వంటి విలువలను ప్రతి పౌరుడు ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన న్యాయం సాధ్యమవుతు దన్నారు. ఈ సందర్భంగా అందరితో తెలంగాణ సామాజిక న్యాయ దినోత్స ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి జగదీష్ ఎస్సీ కార్పొరేషన్, ఈడి రామచారి మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి విశాలక్ష్మి , ఇతర జిల్లా అదికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.